
# నవ్వితే నవ్వండి!



- సేకరణ : వాసంతి మాఘుపు.

## అశ్వత్థామ: హత: కుంజర:

**మొదటి వ్యక్తి** : మహాభారత యుద్ధంలో ధర్మరాజు "**అశ్వత్థామ: హత:** కుంజర:" అని ద్రోణుని సంహరించడానికి తోడ్పడ్డాడు. కలికాలంలో అది సాధ్యమవుతుందా?


**రెండవ వ్యక్తి** : ఎందుకు కాదు. మన రాజకీయనాయకులు "**రోజుకు 24 గంటలు పవర్** కట్" అని ఓటర్లని చంపడం లేదూ!

(కుంజర:, కట్ అన్న పదాలు వినబడీ వినబడనట్లు చెప్పే పదాలు కావున వాటిని సాధారణమైన అక్షరములుగా ముద్రించడమైనది. గమనించే ఉంటారు.)

## Zebra Crossing!

**First Kid : Have you ever seen a lion driving a car?**

**Second Kid :** No. But on street opposite our apartment, I saw a *Zebra Crossing*!



## వ్యాకరణము (గ్రామరు)

**పిల్లడు** : నాన్నా! కంప్యూటర్ కి గ్రామరు రాదా?

**తండ్రి** : ఏం? ఎందుకని?

**పిల్లడు** : మరి కంప్యూటర్‌ని ఆపినప్పుడు " Windows is shutting down!" అని వస్తుంది ఎందుకు?

**తండ్రి** : !?&#!

## ఫుట్‌బాల్ షూస్

**ఖాతాదారు** : (దుకాణంలో కొత్తగా పనిలోకి వచ్చిన ఉద్యోగితో) మీ దగ్గర ఫుట్‌బాల్ షూస్ ఉన్నాయా?

**ఉద్యోగి** : ఉన్నాయండి. ఏ సైజ్ ఫుట్‌బాల్‌కి?

**ఖాతాదారు** : !?!?

## Buffalo

**బుకింగ్ క్లర్క్** : I would like a ticket to Newyork.
**అవతలి కంఠం** : Do you want to go by Buffalo?
**బుకింగ్ క్లర్క్** : Don't be silly. I want to go by plane.
(Buffalo ఓ నగరం అని మీకు తెలుసనుకుంటా.)

## పందెం!

**మొదటి వ్యక్తి** : ఎందుకు విచారంగా ఉన్నావు?
**రెండవ వ్యక్తి** : ఈ రోజు చాలా దురదృష్టకరమైన రోజు! క్రికెట్ మ్యాచ్‌లో ఇండియా గెలుస్తుందని పందెం కాసి రెండుసార్లూ ఓడిపోయాను.
**మొదటి వ్యక్తి** : రెండుసార్లు ఎలా?
**రెండవ వ్యక్తి** : మొదటిసారి ఉదయం 9 గంటలకి 400 రూపాయలకి పందెం కాసాను. రెండవసారి రాత్రి 8 గంటలకి 600 రూపాయలకి పందెం కాసాను. రెండవసారి మరీ దారుణముగా గంటలోనే మ్యాచ్ అయిపోయింది.
(రెండవసారి పందెం కాసినది హైలైట్స్ పైనని చెప్పక్కరలేదనుకుంటా!)

| తేడా! | స్కూల్ జోన్! |
|---|---|
| **టీచర్** : 2 X 5 విలువ ఎంత? | **టీచర్** : రాము స్కూల్‌కి ఇంత ఆలస్యంగా వచ్చావేమి? |
| **స్టూడెంట్** : ??? | **రాము** : స్కూల్ సందు వరకు చాలా ముందుగానే వచ్చానండి. ఆ తరువాతే ఆలస్యమయింది. |
| **టీచర్** : 3 + 2 విలువ ఎంత? | **టీచర్** : ఏం? |
| **స్టూడెంట్** : ??? | **రాము** : అక్కడ రోడ్డు ప్రక్క బోర్డుమీద "School Zone. Go Slow!" అని ఉంది. |
| **టీచర్** : అగ్గిపుల్లకి నీకు తేడా ఏమిటి? | **టీచర్** : |
| **స్టూడెంట్** : ??? | |
| **టీచర్** : దానికి తల ఉంటుంది. నీకు అది లేదు! | |
| **స్టూడెంట్** : | |

*ఈసారికి ఇంతే! మళ్ళీ వచ్చే సంచికలో మరికొన్ని!!*